
గొల్లపల్లి: రాపల్లిలో మంత్రి కొప్పుల ఎత్తుకొని అభిమానం చాటుకున్న కార్యకర్తలు


పెగడపల్లి: బీఆర్ఎస్‌లో చేరిన మద్దులపల్లికి చెందిన నాయకులతో కొప్పుల

# రైతు బంధును అడ్డుకున్నది కాంగ్రెస్సే

- బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

గొల్లపల్లి, నవంబర్ 27: రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నదని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం రాపల్లి, శ్రీరామలపల్లి, బీబీరాజ్‌పల్లి, నందిపల్లె గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోకి వచ్చిన మంత్రికి ప్రజలు బతుకమ్మలు, డీజేచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. గ్రామాల్లో వీధివీధినా తిరుగుతూ ప్రజలను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో మంత్రికి మహిళలు వీర తిలకం దిద్దుతూ మళ్లీ మీదే విజయం అని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు బంధు, రుణమాఫీని ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసిందని, అందులో ఈసీ పరిశీలించి రెండు రోజుల కిందట రైతు బంధు డబ్బులు విడుదల చేయవచ్చని ఆదేశాలు జారీ చేసిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో రైతు బంధు ఆగిపోయిందన్నారు. రైతు బంధు డబ్బులు వేద్దాం అంటే అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఇస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ రైతులు, ప్రజలను మోసం చేసి ఎలాగైనా గద్దెనెక్కాలని చూస్తున్నదన్నారు. నమ్మి ఓటు వేస్తే మన ఐదేళ్ల భవిష్యత్ బుగ్గిపాలవుతుందని హెచ్చరించారు. జాలిపడో, ఏడుస్తున్నాడని ఓటు వేయవద్దని సూచించారు. పదేళ్లల్లో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, గ్రామాల రూపురేఖలు మారాయని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్ర దూసుకుపోతున్నదని చెప్పారు. తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, అభివృద్ధి పథంలో నడుస్తున్న రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయాలని చూస్తున్న కాంగ్రెస్ బూటకపు హామీలకు మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చడానికి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య, జడ్పీటీసీ జలంధర్, ప్యాక్స్ అధ్యక్షులు రాజసుమన్ రావు, మాధవరావు, సర్పంచులు శ్యాం, గంగారెడ్డి, వసంత-తిరుపతి, శంకర్, ఎంపీటీసీ మంజుల-రవీందర్ రావు, రాజన్న, లక్ష్మి-గంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, కో ఆర్డినేటర్ గంగాధర్, యూత్ అధ్యక్షుడు రవీందర్, కో ఆర్డినేటర్ రాంచందర్ రెడ్డి, నాయకులు బాబు, శోభన్, రాజేందర్ రెడ్డి, రాములు, కిషన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


వెల్గటూర్‌లో రోడ్‌షోకు వచ్చిన కేటీఆర్‌కు బొట్టు పెడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

## మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

పెగడపల్లి, నవంబర్ 27: ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో సోమవారం మద్దులపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. రెండు పార్టీలకు చెందిన కడారి కొమురెల్లి, కంబాల కొమురయ్య, రాకేశ్, శేఖర్, యముండ్ల నాగరాజు, మ్యాకల తిరుపతి, కంబాల రాజు, అజయ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా, మంత్రి ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్మ సత్యనారాయణరెడ్డి ఉన్నారు.


కోనేరులో పంచసహస్ర దీపాలంకరణ

## దేదీప్యమానం.. ధర్మపురి క్షేత్రం

ధర్మపురి, నవంబర్ 27: ఆకాశాన మిలమిలలాడే చుక్కలన్నీ ఈ కోనేట్లో మణిదీపాలుగా వెలుగొందాయా.. అన్నట్లుగా మెట్టుమెట్టుకో దీపం.. కష్టాల చీకట్లను తరిమికొడుతూ అడుగడుగుకూ ఓ దీపం.. ఒక్కో దీపం అలా జ్వాలాతోరణమై పంచ సహస్ర దీపాలంకరణగా మారింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) సోమవారం రాత్రి దేదీప్యమానంగా వెలుగొందింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవస్థానం పక్షాన ఏటా నిర్వహించే పంచసహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో భాగంగా ముందుగా దేవస్థానం నుంచి వేద పండితులు, అర్చకులు, సిబ్బంది మేళతాళాల మధ్య బ్రహ్మ పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. కోనేరు మధ్యగల మండపంలో స్వామివారి చిత్రపటాన్ని ఉంచి దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనేరు మెట్ల మీద చుట్టూ అప్పటికే ఏర్పాటు చేసిన ఉంచిన దీపాలను అక్కడే ఉన్న భక్తులు వెలిగించగా కోనేరు ఒక్కసారిగా దేదీప్యమానంగా వెలుగొందింది. కార్యక్రమంలో ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, ఇనగంటి రమ-వెంకటేశ్వరరావు, అక్కనపల్లి సురేందర్, వేముల నరేశ్, గునిశెట్టి రవీందర్, వేద పండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, తిరుపతి, పురోహితులు సంతోష్‌కుమార్, రాజగోపాల్ తదితరులున్నారు.

## కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి


మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు

ధర్మపురి, నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు ప్రైవేట్ ఉపాధ్యాయులను కోరారు. సోమవారం ఆయన ధర్మపురిలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల కాలంలోమంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురిని ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. రాజకీయంగానే కాకుండా ఎల్‌ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎల్‌ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఉపాధ్యాయులందరికీ హెల్త్‌కార్డులు అందజేశారని గుర్తు చేశారు. నియోజకవర్గానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయులు ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిలివేరి శ్యాంసుందర్, పాఠశాల డైరెక్టర్ జొన్నల నవీన్, ప్రైవేట్ లెక్చరర్ గడ్డం బాలరాజు తదితరులున్నారు.

# కారు గుర్తుకే ఓటెయ్యండి

- కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించండి
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం


ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


నందగిరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 27: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణంతోపాటు మండలంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ప్రచారం కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, పురాణపు కిరణ్మయి-సాంబమూర్తి, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, బాలరాజు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 27: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. నందగిరి, సుద్దపల్లి, మద్దులపల్లి. నర్సింహునిపేట, ఐతుపల్లి, కీచులాటపల్లి, లింగాపూర్, రాజారాంపల్లి, ఎల్లాపూర్, ల్యాగలమర్రి, నంచర్ల తదితర గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

## అబ్బాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

జూలపల్లి, నవంబర్ 27 : ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ అబ్బాపూర్‌లో పార్టీ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండె వెంకటేశం, సర్పంచ్ ఈర్ల మల్లేశం, మాజీ సర్పం చ్ బొడిగె లక్ష్మీనారాయణ, నాయకులు అధ్యక్షుడు నిట్టు కొమురయ్య, పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, జంగం సతీశ్, కచ్చు బీరయ్య, గాండ్ల చంద్రమౌళి, గన్ను మహేందర్‌రెడ్డి, గొడిశెల ధర్మయ్య, పెద్దిరెడ్డి గంగరెడ్డి, చిప్ప శంకరయ్య, గన్ను నర్సింహారెడ్డి పాల్గొన్నారు.